క్లుప్తంగా

మినిమం పే స్కేల్ అమలు చేయాలి

నల్లగొండ: సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం పే స్కేల్ అమలు చేయాలని కోరుతూ శనివారం నల్లగొండ పట్టణానికి విచ్చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డికి ఆ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షుడు తిరందాసు సంతోష్‌కుమార్, పగిడిపాటి ప్రవీణ్, యాదయ్య, హమీద్, చొడోజు శ్రీధర్, కొంపెల్లి రమేష్, శ్రీను, అజీమ్, సంధ్యారాణి, ప్రమీల పాల్గొన్నారు.

పాలస్తీనాకు సంఘీభావంగా శాంతి ర్యాలీ



శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న వివిధ సంఘాల నాయకులు

నకిరేకల్: పాలస్తీనాలోని గాజా సిటీపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమాన్ని తక్షణమే విరమించుకోవాలని నకిరేకల్‌లో శనివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి వీరస్వామి, ప్రతినిధులు నంద్యాల హరిందర్, సులోచన, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, ప్రతినిధులు వంటిపాక నగేష్, యాకూబ్ అలీ, విశాల్, ఫహీం, బబ్లూ, రషీద్ తదితరులు ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

చండూరు(గట్టుప్పల్): తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గట్టుప్పల మండలం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముగుదాల సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గూడెపు నరసింహ, ప్రధాన కార్యదర్శిగా వల్లేపు పెంటయ్య, సహాయ కార్యదర్శిగా దొటి కుమార్, కోశాధికారిగా కట్ట చెన్నయ్య ఎన్నికయ్యారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

నల్లగొండ రూరల్: మండలంలోని నర్సింగ్‌భట్ల గ్రామంలో శనివారం నర్సింగ్‌భట్ల విలేజ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 50 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కమిటీ ప్రతినిధి తిరుమల నర్సింహ గ్రామంలో కోతుల సమస్యల పరిష్కారానికి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో జెల్లా కోటిలింగం, తాజుద్దీన్, జెల్లా శ్రీశైలం, సత్తయ్య, శంకరయ్య, బొమ్మగోని సత్యనారాయణ, తిరుమల రాము,శేఖర్, బిక్షం, లింగస్వామి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటారు ప్రారంభం

కనగల్: మండలంలోని జి. యడవల్లి గ్రామ పంచాయతీ పాత చెరువు కింద మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి ఆధ్వర్యంలో వేయించిన బోర్ మోటారును శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం తాగునీటిని హైస్కూల్ ట్యాంక్‌కు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు బిక్షం, కాంగ్రెస్ నాయకులు కర్నాటి పెద్ద గిరి, కేసాని శ్రీనివాస్‌రెడ్డి, కర్నాటి సత్తయ్య, ఊరుగుండ్ల స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ దొంతరబోయిన వెంకటేశం, కనగల్ కేవీఆర్ సోషల్ మీడియా అధ్యక్షుడు పోలే విజయ్‌కుమార్, పర్సనబోయిన గిరి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామమందిరం అక్షింతల పంపిణీ



చిట్యాల: తాళ్లవెల్లెంలలో అక్షింతల కలశాలకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

చిట్యాల: మండలంలోని తాళ్లవెల్లెంల గ్రామంలో శనివారం అయోధ్య రామమందిరం అక్షింతలకు గ్రామ మాజీ సర్పంచ్ వడ్డెపల్లి శ్రీశైలంనేత, ఎంపీటీసీ వడ్డెపల్లి లక్ష్మయ్యనేత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్షింతలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పామనగుళ్ల అంజయ్య, గట్టోజు నరేంద్రచారి, కొమ్మగాని మహేష్, చికిలంమెట్ల గోవర్దన్, బోడ్డుపల్లి శ్రీను, బత్తుల వెంకటయ్య, కంపె నరేష్, పాలాది శ్రీనువాసులు పాల్గొన్నారు. అదేవిధంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెంలో అయోధ్య రామమందిరం అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కన్నెబోయిన మహాలింగం, గుండాల నరేష్‌గౌడ్, ఎడ్ల మహాలింగం, దండబోయిన ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అక్షింతల ఊరేగింపు..

మర్రిగూడ: మండలంలోని కుదాబక్షపల్లి గ్రామంలో అయోధ్య రామమందిరం అక్షింతలను శనివారం గ్రామస్తులు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మైలారపు పార్వతమ్మగిరీష్, మండల ఉపాధ్యక్షుడు పందుల పాండుగౌడ్, బీజేపీ మండల నాయకులు రాజుగౌడ్, మిద్ద సురేష్, మాదగోని శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లులు



నల్లగొండ: విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న గుమ్ముల మోహన్‌రెడ్డి



నల్లగొండటౌన్: కతాల్‌గూడెం కమ్యూనిటీ హాల్ వద్ద ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



రామగిరి(నల్లగొండ): పూజితా అపార్ట్‌మెంట్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు



నల్లగొండలో ముగ్గుల పోటీల్లో గెలుపొంది బహుమతులు అందుకుంటున్న యువతులు

నల్లగొండ: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రిగూడ 13, 14 వార్డుల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి స్థానం పొందిన బొజ్జ నిఖితకు రూ.10,000, ద్వితీయ బహుమతి బొజ్జ కావేరికి రూ.7,500, 3వ బహుమతి పొందిన బొజ్జ రక్షితకు రూ.5,000తో పాటు పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీతఓ జ్యోతి, స్థానిక కౌన్సిలర్ బొజ్జ శంకర్, గురిజ వెంకన్న, గుమ్ముల నాగిరెడ్డి, సుంకరబోయిన మధు, బొజ్జ చిరంజీవి, కొప్పోలు సైదులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండటౌన్: సీపీఎం నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో కతాల్‌గూడెం కమ్యూనిటీ హాల్ వద్ద సీపీఎం సీనియర్ నాయకుడు పజ్జూరి నర్సింహ స్మారకార్థం ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ కార్యదర్శి ఎండీ. సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ, భూతం అరుణ, చంద్రయ్య, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో..

డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ పట్టణంలోని ఎస్ఆర్ కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రామగిరి హాస్పిటల్ చైర్మన్ డా. కవిత, డా. అమూల్య, మల్ల మహేష్, తుమ్మల పద్మ, నరేష్, ప్రశాంతి, తరుణ్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పూజితా అపార్ట్‌మెంట్‌లో..

రామగిరి(నల్లగొండ): సంక్రాంతి పండుగ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని పూజిత అపార్ట్‌మెంట్ నందు శనివారం ముగ్గులు పోటీలు నిర్వహించారు. అపార్ట్‌మెంట్‌లోని మహిళలు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. రంగుల రంగుల ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ గౌరవ అధ్యక్షుడు లెంకల సురేందర్‌రెడ్డి, అధ్యక్షుడు కత్తుల రవీందర్, సెక్రటరీ సంతోష్, ట్రెజరర్ ఆనంద్, ఆరోగ్యం, శోభారాణి, సుశీలమ్మ, విజయలక్ష్మి, కళ్యాణి పాల్గొన్నారు.

కామేశ్వరరావు కాలనీలో..

నల్లగొండ పట్టణంలోని కామేశ్వరరావు కాలనీలో ఆవ్య ఫౌండేషన్ చైర్మన్ రామగిరి అఖిల్‌రావు ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. సుమారు 150 మంది మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సింధూర ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి, కౌన్సిలర్ బొజ్జ మల్లిక, నాగరాజు, కేశవ్, దాసరి సాయి, తార, కొండేటి భవాని తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్: పట్టణ పద్మశాలీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం నకిరేకల్ పట్టణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రముఖ డాక్టర్లు పొడుగు రమేష్, భవ్యశ్రీ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పొట్టబత్తుల పార్థసారథి, గుర్రం అంతయ్య, చిక్కు చంద్రమౌళి, రాపోలు రవి, సిరిపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నకిరేకల్ పట్టణంలోని సాయి మందిరంలో షిర్డీ సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రముఖ డాక్టర్లు రాపోలు మంజుల, సుస్మితారెడ్డి, సోమ సుస్మిత బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సాయి మందిరం అధ్యక్షుడు కాసం లింగయ్య, పోతుల రాములు, బొల్లం సత్తయ్య, వనమా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి: మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీలు శిలివేరు హేమలతాగిరి, రాధారపు విజయలక్ష్మి భిక్షపతి శనివారం వేర్వేరుగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య, జెరిపోతుల భరత్, పుల్లెంల శ్రీనివాస్, నడింపల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్: విజేతలకు బహుమతుల ప్రదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



నల్లగొండ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళలు



నల్లగొండ పట్టణంలో ముగ్గుల పోటీల్లో భారతదేశ పటాన్ని వేస్తున్న చిన్నారి

ఉపాధి పనులు పారదర్శకంగా కొనసాగించాలి

చండూరు: గ్రామీణ ప్రాంతాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు పారదర్శకంగా కొనసాగించాలని డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ నవీన్ అన్నారు. శనివారం చండూరు మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నిర్వహించిన ఉపాధి హామీ పనులపై డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ సమీక్ష నిర్వహించి టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పని దినాలు కల్పించడంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రత్యేక కృషి చేయాలని, అదేవిధంగా నిర్వహించిన పనుల కొలతలు సరైన పద్ధతిలో సేకరించి కూలీలకు నికర వేతనం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నలుగురు టీఏలు, ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి రూ.77,257 రికవరీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కళ్యాణి, ఎంపీడీఓ యాకూబ్‌నాయక్, డీవీఎం చక్రం వేణుగోపాలరావు, గౌరీ తదితరులున్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



చిట్యాల: పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల: పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం చిట్యాలలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్‌గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాదం భిక్షపతి, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ దంతూరి సైదులుగౌడ్, వైస్ ప్రెసిడెంట్ బుద్ధ క్రిష్ణమూర్తి, చిట్యాల మండల శాఖ అధ్యక్షుడు రెబల్లె శరత్, ప్రధాన కార్యదర్శి బండ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్..

నార్కట్‌పల్లి: మండలంలోని శాపల్లి గ్రామంలో గల కమలాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఈ నెల 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవాలయ అనువంశిక అర్చకులు కారంపూడి నరసింహాచార్యులు, కారంపూడి రాకేశాచార్యులు, మాజీ సర్పంచ్ సిద్ధగోని స్వామి, గోలి సాగర్‌రెడ్డి, బింగి మహేష్, మదాసు నర్సింహ ఉన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



మునుగోడు: చొల్లేడులో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ మహేశ్వరీ, యువకులు

చిట్యాల: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో డీవైఎఫ్‌ఐ, ఎస్ఎఫ్‌ఐ, ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి పండుగ క్రీడా పోటీలను శనివారం ఆమె గ్రామ సర్పంచ్ దేశబోయిన పాపమ్మ, ఎంపీటీసీ దేశబోయిన స్వరూపతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంతల చంద్రారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, నెల్లికంటి నర్సింహ, నాతి వెంకట్రామయ్య, పంది నరేష్, నర్సింహ, గోలి సాయికిరణ్, మామిడి రాములు పాల్గొన్నారు.

మునుగోడులో..

మునుగోడు: మండలంలోని చొల్లేడు గ్రామంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను శనివారం చొల్లేడు సర్పంచ్ జనిగళ మహేశ్వరీసైదులు యువకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రికెట్, వాలీబాల్, ఖోఖో, రింగ్ బాల్, స్కిప్పింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.3వేలు, రెండో బహుమతిగా రూ.2వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్‌లో..

చండూరు(గట్టుప్పల్): గట్టుప్పల్ మండల కేంద్రంలో లైట్ అండ్ లైఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను శనివారం జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇడెం రోజా, తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నాయకులు రవీందర్, వీరభద్రరావు, సత్తయ్యగౌడ్, మల్లేశం, యూత్ సభ్యులు దోర్నాల వినయ్‌కుమార్, భీమగాని సుభాష్, ఇడం విజయకుమార్, అప్పం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ: సంక్రాంతి పండుగ సందర్భంగా మర్రిగూడ మండల పరిధిలోని ఇందుర్తి గ్రామంలో ఎస్ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శనివారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, గ్రామ సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్నరవి, నాయకులు బండ శ్రీశైలం, గిరి విష్ణు, బద్రి, ఐతగోని నరసింహ, ఎండీ. హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన రేఖల భద్రాద్రి



మంత్రితో రేఖల భద్రాద్రి

నల్లగొండ: గొంతు నొప్పితో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు, ఏఐసీఎఫ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ రేఖల భద్రాద్రి పరామర్శించారు. ఆయనతో పాటు పలువురు పాస్టర్లు, క్రైస్తవులు కలిసి మంత్రి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తు వెంకట్‌రెడ్డికి బోకే అందజేశారు. కార్యక్రమంలో కట్ట మోజేష్, రూత్ మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

శాలిగౌరారం: మండలంలోని చిత్తలూరు, పెర్కకొండారం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన సింగిల్‌విండో డైరెక్టర్లు గిరగాని వెంకన్న, యాళ్ల కవితావెంకట్‌రెడ్డిలు ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, మాధారంకలాన్ ఎంపీటీసీ నోముల జనార్దన్, డీసీసీ నాయకులు పాదూరి శంకర్‌రెడ్డి, అన్నెబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి



మునుగోడు: సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు: నియోజకవర్గంలోని ప్రతి ఒక గ్రామానికి మూడేళ్ల కాలంలో దశలవారీగా బీటీ రోడ్ల నిర్మాణానికి అవసరమైయినా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. మొదటి దఫాలో ప్రధానంగా జాతీయ రహదారికి లింకు కలిగిన రోడ్లని పంచాయతీరాజ్ నుంచి ఆర్అండ్‌బీకి బదిలీచేసి వాటి అన్నింటినీ డబుల్ రోడ్లుగా మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నల్లగొండ జిల్లా పరిధిలోని కచలాపురం నుంచి వెలిమినేడు, తాస్కానిగూడెం నుంచి చండూరు, అంతంపేట నుంచి శివన్నగూడెం, ముష్టిపల్లి నుంచి మల్లేపల్లి వరకు డబుల్ రోడ్లకు అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా యాదాద్రి జిల్లా పరిధిలోని కొయ్యలగూడెం-పీపల్‌పహాడ్, గుడిమల్కాపురం-పలివెల, జనగాం-ఆరుట్ల, చౌటుప్పల్-సంగెం వరకు డబుల్ రోడ్లతో పాటు చౌటుప్పల్ నుంచి వలిగొండ వరకు నాలుగు లేన్ల రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. మునుగోడు మండల కేంద్రంలో డివైడర్లతో పాటు రోడ్డుకు ఇరువైపులా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, ఫుట్‌పాత్‌ల ఏర్పాటుకు అంచనాలు వేయాలన్నారు. సాధ్యమైనంత త్వరలో ప్రతిపాదనలు సిద్ధం చేస్తే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి వెంటనే పనులు ప్రారంభింపచేస్తానన్నారు. సమావేశంలో ఆర్అండ్‌బీ ఎస్ఈ రాజేశ్వర్ రెడ్డి, ఈఈ యాకుబ్, డీఈ సురేందర్, పంచాయతీరాజ్ ఈఈలు భూమన్న, వెంకటేశ్వర్లు, డీఈలు రఘుపతి, బాలచందర్, ఏఈలు పాల్గొన్నారు.

బెల్టు దుకాణాలతోనే ఆర్థిక ఇబ్బందులు..

గ్రామాలల్లో విచ్చలవిడిగా బెల్టు దుకాణాల ద్వారా మద్యం విక్రయాలు కొనసాగుతుండటంతో అనేక కుటుంబాలల్లో ఆర్థిక ఇబ్బందులు తలెతున్నాయని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడు మండలంలోని కొరటికల్ గ్రామంలో బెల్టు దుకాణాల ద్వారా మద్యం విక్రయిస్తున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే శనివారం రాత్రి ఆ గ్రామానికి వెళ్లి బెల్టు దుకాణాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ మద్యానికి దూరంగా ఉండాలని కోరారు. గ్రామంలోని ఇద్దరు మహిళలు తమ భర్తలు రోజూ మద్యం తాగి ఇంట్లో గొడవ పడుతున్నారని ఎమ్మెల్యే ఎదుట బోరున విలపించారు. అనంతరం గ్రామంలోని 15మంది మహిళలు, 10మంది పురుషులతో ఓ కమిటీని ఏర్పాటు చేసి బెల్టు దుకాణాల మూసివేతకు కృషి చేయాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుంభం శ్రీనివాస్‌రెడ్డి, నారబోయిన రవి, జాల వెంకన్నయాదవ్, మందుల బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు అభివృద్ధే లక్ష్యం

చండూరు: మునుగోడు నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన గట్టుప్పల్ మండల కేంద్రంలో తేరట్‌పల్లి, కమ్మగూడెం, గట్టుప్పల్ గ్రామాలకు చెందిన చేనేత కార్మికులకు స్టాండ్ మగ్గాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత కార్మికులతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. 2009లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డితో మాట్లాడి రుణమాఫీ చేయించానని అన్నారు. కార్యకర్తలు, ప్రజల అందరి సహకారంతోనే త్వరలో తనకు మంత్రి పదవి రానుందని, కార్యకర్తలు, ప్రజలకు నిరంతరంగా అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కైలాస్‌నేత, సర్పంచ్ ఇడం రోజా, మాజీ జెడ్పీటీసీ నామని గోపాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెరుపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రావుల రమేష్, మల్లేశం, పగిళ్ల ఆది తదితరులు ఉన్నారు.

ఆన్‌లైన్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి



కట్టంగూర్: దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్

కట్టంగూర్: ప్రజాపాలనలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులను పకడ్బందీగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. శనివారం కట్టంగూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించి మాట్లాడారు. శనివారం సాయంత్రానికి ప్రజాపాలన అప్లికేషన్స్ డేటా ఎంట్రీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల ఎలక్టోరల్ రివిజన్ వర్క్‌ను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ డొంకెన స్వప్న, ఎంపీడీఓ పోరెళ్ల సునీత, ఎంపీఓ అతార్ పర్వేజ్, డిప్యూటీ తహసీల్దార్ జూకూరి సుకన్య, ఆర్ఐ కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదు త్వరగా పూర్తి చేయాలి..

నార్కట్‌పల్లి: ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. నార్కట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని శనివారం ఆయన తనిఖీ చేసి పలు రికార్డులతో పాటు ఓటరు నమోదు, సవరణ కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఫారాలను పరిశీలించారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో త్వరలో ఎంట్రీ చేయాలని సిబ్బందికి సూచించారు. తహసీల్దార్ పద్మ, ఆర్ఐ తరుణ్ ఉన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయం



మాట్లాడుతున్న పీఆర్‌టీయూ టీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): తెలంగాణలోని ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయూ టీఎస్ ధ్యేయమని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండలోని లెక్చరర్స్ భవన్‌లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గత 12 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిజాయితీగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి 70శాతం సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర శాఖ పని చేస్తుందన్నారు. తెలంగాణ వచ్చి 10 సంవత్సరాలు గడుస్తున్నా ఉపాధ్యాయ సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదన్నారు. సమావేశంలో నల్లగొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిలుముల బాల్‌రెడ్డి, కొడదల శంకర్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మంచిరెడ్డి అనంత్‌రెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎస్. చంద్రశేఖర్‌రావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు కందిమల్ల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. వివిధ సంఘాల నుంచి పీఆర్‌టీయూలో చేరారు. చేరిన వారిలో సీహెచ్. కళింగచారి, మణిరాజు, నాగయ్య, అన్వర్, శ్రీనివాసచారి, రమేష్ ఉన్నారు.

కనుల పండువగా ఎదుర్కోలు మహోత్సవం



విద్యుత్ దీపాల వెలుగుల్లో రామాలయం





ప్రత్యేక అలంకరణలో అమ్మవారు, స్వామివారు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని రామగిరి సీతారామచంద్రస్వామి దేవాలయంలో శనివారం రాత్రి స్వామివారి ఎదుర్కోలు మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అర్చకులు స్వామి, అమ్మవార్ల గుణగణాలను వర్ణించడం భక్తులను అలరించింది. ఆలయమంతా విద్యుత్ దీపాలతో అలంకరించారు.

నేడు తిరుకల్యాణ మహోత్సవం..

ఆదివారం రాత్రి సీతారామచంద్రస్వామి దేవాలయంలో గోదాదేవి రంగమన్నారు స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

ఘనంగా సుదర్శన హోమం

శాలిగౌరారం: మండల కేంద్రంలోని శాలిగౌరారం ప్రాజెక్టు వద్ద ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో శనివారం సుదర్శన హోమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు శేషభట్టర్ నర్సింహాచార్యులు, రత్నమాచార్యులు, జగన్మోహనాచార్యులు, జెడ్పీటీసీ ఎర్ర రణీల, తిరుమలరాయునిగూడెం, ఉప్పలంచ సర్పంచ్‌లు గౌర వీరయ్య, బండారు మల్లయ్య, మాధారంకలాన్ ఎంపీటీసీ నోముల జనార్దన్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు ఎర్ర చైతన్య తదితరులు పాల్గొన్నారు.

మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలు



తాటికల్ వృద్ధాశ్రమంలో మెల్విన్ జోన్స్ జయంతి వేడుకల్లో పాల్గొన్న లయన్స్ క్లబ్ సభ్యులు

నకిరేకల్: లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ మెల్విన్ జోన్స్ జయంతిని పురస్కరించుకుని శనివారం నకిరేకల్ మండలం తాటికల్ శివారులోని వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు అల్పాహారం అందించారు. క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ ప్రతినిధులు డాక్టర్ యానాల మోహన్‌రెడ్డి, బొల్లం కృష్ణమూర్తి, ఎస్. రాంమోహన్‌రావు, వరకాంత నారాయణరెడ్డి, సూర్యచంద్రరావు, తక్కలపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల కులస్తులకు పింఛన్ ఇవ్వాలి

నల్లగొండ రూరల్: 50 ఏళ్లు నిండిన ఎరుకల కులానికి చెందిన మహిళలకు ప్రభుత్వం పింఛన్ ఇవ్వాలని ఎరుకల సంఘం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ, జిల్లా అధ్యక్షుడు మానుపాటి భిక్షమయ్య అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఎరుకల సంఘం మహిళ జిల్లా అడ్‌హక్ నూతన కమిటీ ఎన్నిక అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అడ్‌హక్ కమిటీ కన్వీనర్‌గా కోనేటి ఇందిర, కోకన్వీనర్లుగా మానపాటి జ్యోతి, సుల్తాన్ సుచరిత, వల్లభాయ్ మంగమ్మ, రుద్రాక్షి వనజ, నల్లగొండ ఎల్లమ్మ, మానపాటి పుష్పలత, నిమ్మల మహేశ్వరి, రుద్రాక్షి నాగమణి, వల్లభాయ్ కవిత, వనం స్వాతిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుల్తాన్ వెంకన్న, ప్రచార కార్యదర్శి మానుపాటి పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.